## 1st & 2nd june 2022:

NSS volunteers of St.Ann’s college acted as Resource persons in 14th & 15th day activities in summer camp at Prakash Nagar Library. Group discussions & Presentations, Dance Practice and Reading of Books are the important activities.







# నాట్యంలో- బృంద చర్చల్లో ఉత్సాహంగా పాల్గొన్న బాలలు









ప్రకాష్ నగర్ లోగల శాఖా గ్రంథాలయంలో గురువారం బాలలు నాట్యంలో, బృంద చర్చల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం వాలంటీర్లు బి.తనూష బాలలకు నాట్యంలో శిక్షణ ఇవ్వగా, షగుప్తా అజ్మీ రోషన్ బేగం, ఆశ, సిరి బృంద చర్చలో తర్ఫీదు ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణకు చేపట్టవలసిన చర్యలపై బాలలు చర్చించి తమ అభిప్రాయాలు తెలియజేశారు. సమావేశంలో ప్రముఖ కవి కే. సత్తిరాజు, కార్మిక నాయకులు బి. సత్యానందం, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కుర్చీల ఆటను నిర్వహించారు.



# నాట్యంలో బృంద చర్చల్లో ఉత్సాహంగా పాల్గొన్న బాలలు



గాజువాక (విజయభాను న్యూస్): పారిశ్రామిక ప్రాంతం ప్రకాష్ నగర్ లోని శాఖా గ్రంథాలయంలో గురువారం బాలలు నాట్యంలో, బృంద చర్చల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం వలంటీర్లు బి.తనూష బాలలకు నాట్యంలో శిక్షణ ఇవ్వగా, షగుఫ్తా అజ్మీ, రోషన్ బేగం, ఆశ, సిరి బృంద చర్చలో తర్ఫీదు ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణకు చేపట్టవలసిన చర్యలపై బాలలు చర్చించి తమ అభిప్రాయాలు తెలియచేశారు. సమావేశంలో ప్రముఖ కవి కె. సత్తిరాజు, కార్మిక నాయకులు బి. సత్యానందం, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం కుర్చీల ఆటను నిర్వహించారు.



నాట్యంపై శిక్షణను తిలకిస్తున్న బాలలు

# గ్రంథాలయంలో నృత్య శిక్షణ

ప్రజాశక్తి–ములగాడ : మల్కాపురం ప్రకాష్‌నగర్‌లోని శాఖా గ్రంథాలయంలో గురువారం బాలలు నాట్యం, బృంద చర్చల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం వాలంటీర్లు బి.తనూష బాలలకు నాట్యంలో శిక్షణ ఇచ్చారు. షగుఫ్తా అజ్మీ, రోషన్ బేగం, ఆశ, సిరి బృంద చర్చలో తర్ఫీదు ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై బాలలు చర్చించి తమ అభిప్రాయాలు తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రముఖ కవి కె.సత్తిరాజు, కార్మిక నాయకులు బి.సత్యానందం, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కుర్చీల ఆటను నిర్వహించారు.

# నృత్యాలు, చిత్రలేఖనంపై శిక్షణ

విశాలాంధ్ర-చోడవరం



: స్థానిక శాఖా గ్రంథాలయంలో కొనసాగుతున్న వేసవి శిక్షణా శిబిరంలో గురువారం విద్యార్థులకు నృత్యాలు, చిత్రలేఖనంపై శిక్షణ అందించినట్లు ఇన్‌ఛార్జి గ్రంథాలయాధికారి ఎం.సాయిలక్ష్మి జోగేశ్వరి తెలియ జేసారు. విద్యార్థుల ఉన్నతికి గ్రంథ పఠనంతో బాటు సాంకేతిక, సాంస్కృతిక కళలు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది విద్యార్థులు పైగా పాల్గొన్నట్లు తెలిపారు.



మల్కాపురం : 61 వ వార్డు ప్రకాష్ నగర్ లోని శాఖా గ్రంథాలయంలో బాలలు నాట్యంలో, బృంద చర్చల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం వలంటీర్లు బి.తనూష బాలలకు నాట్యంలో శిక్షణ ఇవ్వగా, షగుఫ్తా అజ్మీ, రోషన్ బేగం, ఆశ, సిరి బృంద చర్చలో తర్ఫీదు ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణకు చేపట్టవలసిన చర్యలపై బాలలు చర్చించి తమ అభిప్రాయాలు తెలియజేశారు. సమావేశంలో ప్రముఖ కవి సత్తిరాజు, కార్మిక నాయకులు సత్యానందం, ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కుర్చీల ఆటను నిర్వహించారు.

**4th june 2022:**

Felicitation programme was conducted to Miss K. Lavanya, 1st B. Com , NSS volunteer of st. Ann's Degree college for women, Malkapuram, Visakhapatnam for participating in National Integration camp ( NIC) at Patiala , Punjab. Sister Ann Mary, the Assistant Superior General of st. Ann's Society, Dr. Sister Prema Kumari, Principal of the college, Bhagya Lakshmi Eps , DPO, NSS, visakhapatnam District, Anasuya Devi and Anjali Devi Programme officers of NSS appreciated Miss Lavanya.



RNI No : APTEL/2016/68912
POSTAL LICENSE NO: VSP/243/2019-21

న్యూస్ 99
తెలుగు దినపత్రిక

# భిన్నత్వంలో ఏకత్వానికి జాతీయ సమైక్యతా శిబిరాలు దోహదం



ములగాడ.న్యూస్99 : భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించడానికి జాతీయ సమైక్యతా శిబిరాలు దోహదపడతాయని సెయింట్ ఆన్స్ సొసైటీ అసిస్టెంట్ సుపీరియర్ జనరల్ సిస్టర్ ఆన్ మేరీ అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథక వలంటీర్ కుమారి కె.లావణ్య పంజాబ్ లోని పాటియాలా జిల్లాలో గల రాజ్ పుర లో గల చిత్కార యూనివర్సిటీలో మే 20 నుండి 26 వరకు జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొని వచ్చిన సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ... దేశ ఐక్యతకు. సమగ్రతకు. భారత సంస్కృతిని అర్థం చేసుకోవడానికి జాతీయ సమైక్యత శిబిరాలు అవసరమని అన్నారు.సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి మాట్లాడుతూ ...ఇంత చక్కని జాతీయ అవకాశం సెయింట్ ఆన్స్ వాలంటర్ కు రావడం గర్వకారణమని అన్నారు. అభినందన సమావేశంలో జాతీయ సేవా పథక జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్ భాగ్యలక్ష్మి. ఇతర ప్రోగ్రాం అధికారులు వై అనసూయదేవి. వి అంజలీదేవి. వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ క్యాంపు వల్ల అన్ని రాష్ట్రాల ఆచార వ్యవహారాలు. సంస్కృతి అర్థం అయ్యాయని. ఇది జీవితంలో ఒక మధురానుభూతి అని శిబిరంలో పాల్గొన్న లావణ్య అన్నారు,

## భిన్నత్వంలో ఏకత్వానికి

# జాతీయ సమైక్యతా శిబిరాలు దోహదం



గాజువాక (విజయభాను న్యూస్): భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించ డానికి జాతీయ సమైక్యతా శిబిరాలు దోహద పడతాయని సెయింట్ అన్స్ సొసైటీ అసిస్టెంట్ సుపీరియర్ జనరల్ సిస్టర్ అన్ మేరీ అన్నారు. సెయింట్ అన్స్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథక వలంటీర్ కుమారి కె.లావణ్య పంజాబ్ లోని పాటియాలా జిల్లాలో గల రాజ్ పుర లో గల చిత్కార యూనివర్సిటీలో మే 20 నుండి 26 వరకు జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొని వచ్చిన సందర్భంగా బుధవారం మల్కాపురం లో నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ-దేశ ఐక్యతకు, సమగ్రతకు, భారత సంస్కృతిని అర్థం చేసుకోవడానికి జాతీయ సమైక్యత శిబిరాలు అవసరమని అన్నారు.సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి మాట్లాడుతూ - ఇంత చక్కని జాతీయ అవకాశం సెయింట్ అన్స్ వలంటీర్ కు రావడం గర్వకారణమని అన్నారు. అభినందన సమావేశంలో జాతీయ సేవా పథక జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, ఇతర ప్రోగ్రాం అధికారులు వై.అనసూయదేవి, వి. అంజలీదేవి, వలంటీర్లు పాల్గొన్నారు. ఈ క్యాంపు వల్ల అన్ని రాష్ట్రాల ఆచార వ్యవహారాలు, సంస్కృతి అర్థం అయ్యాయని, ఇది జీవితంలో ఒక మధురానుభూతి అని శిబిరంలో పాల్గొన్న లావణ్య అన్నారు.

---

## భిన్నత్వంలో ఏకత్వానికి

# జాతీయ సమైక్యతా శిబిరాలు దోహదం

ప్రజాశక్తి -ములగాడ : భిన్నత్వంలో ఏకత్వం సాధనకు జాతీయ సమైక్యతా శిబిరాలు దోహదపడతాయని సెయింట్ ఆన్స్ సొసైటీ అసిస్టెంట్ సుపీరియర్ జనరల్ సిస్టర్ ఆన్ మేరీ అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ కె.లావణ్య పంజాబ్‌లోని పాటియాలా జిల్లా రాజ్‌పురలోని చిత్కార యూనివర్సిటీలో జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొని వచ్చిన సందర్భంగా సమావేశం నిర్వహించి, లావణ్యను అభినందించారు.ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ, జాతీయ సమైక్యతా శిబిరంలో పాల్గొనడం ఒక మధురానుభూతియని, దీని ద్వారా విభిన్న రాష్ట్రాల ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలు, సంస్కృతి గురించి తెలుసుకునే వీలు కలిగిందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి, ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి, ఇతర ప్రోగ్రాం అధికారులు వై.అనసూయదేవి, వి.అంజలీదేవి పాల్గొన్నారు.

ABN ఆంధ్రజ్యోతి

జానికి సంబంధించిన కాగితాలను తీసుకురావాలని సూచించారు.

# ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్‌కు అభినందన



లావణ్యను అభినందిస్తున్న ఎన్ఎస్ఎస్ అధికారిణులు

మల్కాపురం, జూన్ 3 : భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించడానికి జాతీయ సమైక్యతా శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని సెయింట్ ఆన్స్ సొసైటీ అసిస్టెంట్ సుపీరియర్ జనరల్ సిస్టర్ ఆన్ మేరి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం వలంటీర్ కె.లావణ్య పంజాబ్‌లోని పాటియాలా జిల్లాలో గల చిత్కార యూనివర్శిటీలో జరిగిన జాతీయ సమైక్యతా శిబిరంలో పాల్గొంది. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారత సంస్కృతిని అర్థం చేసుకోవడానికి జాతీయ సమైక్యత శిబిరాలు అవసరమని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి, ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రామ్ అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి, అనసూయదేవి, వి.అంజలిదేవి, వలంటీర్లు పాల్గొన్నారు.

Date : 04/06/2022 EditionName : Visakhapatnam PageNo : 9

ఈనాడు
epaper.eenadu.net

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌కు అభినందన



సింధియా, న్యూస్‌టుడే: జాతీయస్థాయి ఎన్ఎస్ఎస్ శిబిరాల్లో పాల్గొనడంతో విద్యార్థుల్లో సమైక్య భావన పెరుగుతుందని సెయింట్ ఆన్స్ సొసైటీ అసిస్టెంట్ సుపీరియర్ జనరల్ సిస్టర్ అన్‌మేరీ అన్నారు. పారిశ్రామిక ప్రాంతం సెయింట్‌ఆన్స్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ కె.లావణ్య గత నెల 20 నుంచి 26వ తేదీ వరకు పంజాబ్ పాటియాలాలో ఏర్పాటు చేసిన శిబిరంలో పాల్గొని, తిరిగి రావడంతో శుక్రవారం కళాశాలలో అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిస్టర్ ప్రేమ, జిల్లా ఎన్ఎస్ఎస్ పీవో ఈపీఎస్ భాగ్యలక్ష్మి, పీవోలు వై.అనసూయాదేవి, అంజలీదేవి తదితరులు పాల్గొన్నారు.

Date : 04/06/2022
EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM )
PageNo : 08



## క్లుప్తంగా...

### భిన్నత్వంలో ఏకత్వానికి కృషి



కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ ప్రేమ, భాగ్యలక్ష్మి

మల్కాపురం: భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించడానికి జాతీయ సమైక్యతా శిబిరాలు దోహదపడతాయని మల్కాపురం సెయింట్ ఆన్స్ సొసైటీ అసిస్టెంట్ సుపీరియర్ మేరీ అన్నారు. కళాశాలలో డిగ్రీ చదువుతున్న కె.లావణ్య పాటియాలా జిల్లాలో గత నెలలో జరిగిన జాతీయ సమైక్య శిబిరంలో కళాశాల నుంచి పాల్గొని అద్భుత ప్రతిభ చూపింది. కళాశాలలో శుక్రవారం ఆమెను అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ ప్రేమ మాట్లాడుతూ ఇంతటి చక్కని అవకాశం తమ కళాశాల విద్యార్థినికి రావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, వై.అనసూయాదేవి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Sat, 04 June 2022
https://epaper.sakshi.com/c/68427401

**4th june 2022:**

Environment day celebrations were conducted in summer camp at Prakash Nagar Library on 4th June 2022. Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS, Miss. Y. ANASUYA DEVI, PO Unit-II of this college & NSS volunteers and children participated in the programme. Prizes were distributed to the winners of the competitions which are conducted on this occasion.




SUMMER


SUMMER

SUMMER

SUMMER

SUMMER

SUMMER

SUMMER





ABN ఆంధ్రజ్యోతి

పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో పర్యావరణ దినోత్సవం

**మల్కాపురం, జూన్ 4 :** మన చుట్టూ ఉండే గాలి నీరు, నేల పరిసరాలు కలుషితం కాకుండా చూడవలసిన బాధ్యత మనందరిపై ఉందని జాతీయ సేవా పథకం అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక ప్రకాశ్‌నగర్‌లో గల మల్కాపురం శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న బాలల వేసవి శిక్షణ శిబిరంలో శనివారం పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

Date : 05/06/2022 EditionName : Visakhapatnam
PageNo : 9





# పర్యావరణాన్ని కాపాడడం మన బాధ్యత:







మన చుట్టూ ఉండే గాలి. నీరు. నేల. పరిసరాలు కలుషితం కాకుండా చూడవలసిన బాధ్యత మనందరిపైనా ఉందని జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక ప్రకాష్ నగర్ శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న బాలల వేసవి శిక్షణా శిబిరంలో శనివారం పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సదస్సులో భాగ్యలక్ష్మి ముఖ్య వక్త గా మాట్లాడుతూ...పర్యావరణ కాలుష్యం లేకపోతే. మానవ జీవితం ఆరోగ్యంగా మరియు ఆహ్లాదంగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ చెత్తను చెత్తకుండీలో వేయడం. మొక్కలను పెంచడం అలవాటు చేసుకోవాలని అన్నారు. సమావేశంలో జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై అనసూయదేవి...పాలిథిన్ కవర్లను నిషేధించ వలసిన ఆవశ్యకత పైన. సామాజిక కార్యకర్త శ్రీమతి ముస్తారి బేగం- పర్యావరణం పట్ల బాలలకు ఉన్న బాధ్యత పైన. ప్రముఖ కవి కే సత్తిరాజు -అడవుల నరికివేత ఆపవలసిన అవసరం పైన, కార్మిక నాయకులు బి సత్యానందం పారిశ్రామిక కాలుష్యం తగ్గించడం పైన. గ్రంథాలయ అధికారి బివిఎస్ అప్పారావు నీటిని కలుషితం కాకుండా కాకుండా చూడవలసిన తీరు పైన ప్రసంగించారు. అనంతరం పర్యావరణంపై నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు అతిథులు బహుమతులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథక వాలంటీర్లు తనూష. సిరి. ఆశ. రోషన్ బేగం, షగుఫ్తా అజ్మీ మరియు పెద్ద సంఖ్యలో బాలలు పాల్గొన్నారు,





# ప్లాస్టిక్‌తో పర్యావరణానికి చేటు

- నార, గుడ్డ సంచుల వినియోగంతో మేలు
- ధాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు

సింధియా: ప్లాస్టిక్ వద్దు– పర్యావరణమే ముద్దు అనే నినాదంతో ధాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మహిళలకు గుడ్డ సంచులు పంపిణీ చేశారు. జీవీఎంసీ చేపట్టిన ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా ధాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పారిశ్రామిక ప్రాంతం పరిధిలోని ఏకేసీకాలనీ, కాకరల్లోవ, చింతల్లోవ, ప్రకాష్‌నగర్, జనతాకాలనీ, ఇందిరాకాలనీ, నెహ్రూనగర్, కంచమ్మకాలనీ తదితర ప్రాంతాలకు చెందిన పొదుపు సంఘాల మహిళలతో ఇంటి ఇంటి ప్రచారం చేశారు. ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని ప్రతిజ్ఞలు, ర్యాలీలు నిర్వహించారు. తడి–పొడి చెత్తను ఇంటి వద్దే వేరుచేయడం, తడి చెత్తతో ఎరువు తయారు చేసి కూరగాయలను పెంచడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా మల్కాపురం కాలనీయ సమాఖ్య పరిధిలో ఉన్న 450 పొదుపు సంఘాల్లో ఉన్న 6500 మంది సభ్యులకు ప్లాస్టిక్ వాడకాన్ని ఏ విధంగా నిషేధించాలో వివరించారు. ప్రతి ఇంటికి ప్లాస్టిక్ నిషేధంపై పోస్టర్ అతికించడం, మహిళలచే ప్రతిజ్ఞ చేయించడంతో పాటు మహిళలకు గుడ్డ సంచులు కూడా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సమాఖ్య ఐసీఆర్పీ కె. మురళీకృష్ణారావు, కృష్ణవేణి, లక్ష్మి, సరోజిని, నాగమణి, వరలక్ష్మి, తులసి తదితరులు పాల్గొన్నారు.



ప్లాస్టిక్ అనర్థాలను ప్రజలకు వివరిస్తున్న ధాన్ ఫౌండేషన్ సభ్యులు

**ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం**

గోపాలపట్నం: గోపాలపట్నం శాఖ గ్రంథాలయంలో విద్యార్థులతో శనివారం ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని ప్రతిజ్ఞ చేయించారు. గ్రంథాలయాధికారి ఎస్‌వీ నరసింహం మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల నష్టాలను వివరించారు. ప్లాస్టిక్‌ను మా కుటుంబాలు నిషేధించే విధంగా కృషి చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సంతోష్, మురళీ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



గోపాలపట్నం గ్రంథాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

**పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత**

సింధియా: మానవ మనుగడకు అవసరమైన గాలి, నీరు, నేల, వనరులు కలుషితం కాకుండా పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని జాతీయ సేవా పథకం ప్రోగ్రాం జిల్లా అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. జీవీఎంసీ 63వ వార్డు ప్రకాష్‌నగర్ శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శనివారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సదస్సులో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం లేకపోతే మానవ జీవితం ఎంతో ఆరోగ్యంగా, ఆహ్లాదకరంగా ఉండేదన్నారు. ప్రతి ఒక్కరు చెత్తను చెత్త కుండీల్లో వేయడం, మొక్కలను పెంచడం విధిగా అలవాటు చేసుకోవాలన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ సీనియర్ ప్రోగ్రాం అధికారి జనసూయాదేవి పాలిథిన్ సంచులను నిషేధించాల్సిన ఆవశ్యకతపై, సామాజిక సేవా కార్యకర్త ముస్తారి బేగం పర్యావరణం పట్ల బాలలకు ఉన్న బాధ్యతను వివరించారు. ప్రముఖ కవి సత్తిరాజు అడవుల నరికివేత వల్ల ప్రకృతికి విఘాతం కలుగుతుందన్నారు. కార్మిక నాయకులు బి. సత్యానందం, గ్రంథాలయ అధికారి డీఎంఎస్ అప్పారావు ప్రసంగించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై వివిధ రకాల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు తరూష, సిరి, ఆశ, రోషన్ బేగం, షేక్ అక్మ్హ, పెద్ద సంఖ్యలో బాలలు పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణపై బాలలకు అవగాహన కల్పిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు

ఈనాడు
epaper.eenadu.net

## విజ్ఞాన శిబిరాలతో ప్రయోజనం

సింధియా, న్యూస్‌టుడే : ఏటా గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహిస్తే... విద్యార్థులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని జిల్లా జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. ఆదివారం 61వ వార్డు ప్రకాశ్‌నగర్ గ్రంథాలయంలో తరగతుల నిర్వాహకులు కవి సత్తిరాజు, కార్మిక సంఘం నేత వి. సత్యానందరావు కృషిని అభినందించారు. సెయింట్‌ఆన్స్ కళాశాల అధ్యాపకురాలు వై. అనసూయదేవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ఎన్‌ఎస్‌ఎస్ పీవో భాగ్యలక్ష్మి

Date : 06/06/2022 EditionName : ANDHRA PRADESH ( VISAKHAPATNAM ) PageNo : 07

## పర్యావరణాన్ని కాపాడడం మన బాధ్యత



విశాలాంధ్ర - మల్కాపురం: మన చుట్టూ ఉండే గాలి, నీరు, నేల, పరిసరాలు కలుషితం కాకుండా చూడవలసిన బాధ్యత మనం దరిపైనా ఉందని జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక ప్రకాష్ నగర్ శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న బాలల వేసవి శిక్షణా శిబిరంలో శనివారం పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి, సామాజిక కార్యకర్త ముస్తారి బేగం, ప్రముఖ కవి సత్తిరాజు, కార్మిక నాయకులు సత్యానందం, గ్రంథాలయ అధికారి బి.వి.ఎస్.అప్పారావు, జాతీయ సేవా పథక వాలంటీర్లు తనూష, సిరి, ఆశ, రోషన్ బేగం, షగుఫ్తా అజ్మీ పాల్గొన్నారు.

# ఘనంగా పర్యావరణ దినోత్సవం



ములుగాడ (విజయభాను న్యూస్ ): మన చుట్టూ ఉండే గాలి, నీరు, నేల, పరిసరాలు కలుషితం కాకుండా చూడవలసిన బాధ్యత మనందరిపైనా ఉందని జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి జిల్లా ప్రోగ్రాం అధికారి జి.వి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని ప్రకాష్ నగర్ శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న బాలల వేసవి శిక్షణా శిబిరంలో శనివారం పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సదస్సులో భాగ్యలక్ష్మి ముఖ్య వక్త గా మాట్లాడుతూ- పర్యావరణ కాలుష్యం లేకపోతే, మానవ జీవితం ఆరోగ్యంగా మరియు ఆహ్లాదంగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ చెత్తను చెత్తకుండీలో వేయడం, మొక్కలను పెంచడం అలవాటు చేసుకోవాలని అన్నారు. సమావేశంలో జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయదేవి - పాలిథిన్ కవర్లను నిషేధించ వలసిన ఆవశ్యకత పైన, సామాజిక కార్యకర్త ముస్తారి బేగం- పర్యావరణం పట్ల బాలలకు ఉన్న బాధ్యత పైన, ప్రముఖ కవి కె. పత్రిరాజు -అడవుల నరికివేత ఆపవలసిన అవసరం పైన, కార్మిక నాయకులు బి. సత్యానందం- పారిశ్రామిక కాలుష్యం తగ్గించడం పైన, గ్రంథాలయ అధికారి బి.వి.ఎస్. అప్పారావు - నీటిని కలుషితం కాకుండా చూడవలసిన తీరు పైన ప్రసంగించారు. అనంతరం పర్యావరణంపై నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు అతిథులు బహుమతులను అందజేసి, అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథక వాలంటీర్లు తనూజ, సిరి, ఆశ, రోషన్ బేగం, షగుఫ్తా అఖ్మ మరియు పెద్ద సంఖ్యలో బాలలు పాల్గొన్నారు.

**5th june 2022:**

**Miss. E.PS. BHAGYA LAKSHMI, Y. ANASUYA DEVI NSS & volunteers of st Ann's Degree college participated in Environment day celebrations at Hotel Meghalaya conducted by Human Rights council on 5th June 2022. Sri Shyam Prasad , Madhavi Ganapathi , Bhagya Lakshmi Eps , Anasuya Devi , Members of Human Rights council , NSS volunteers of st Ann's Degree college and students of Prism College participated in the programme.**


COUNCIL
Day


HUMAN RIGHTS COUNCIL
VISAKHAPATNAM
"Only One Earth"


HUMAN RIGHTS COUNCIL
VISAKHAPATNAM
"Only One Earth"
World Environment Day
2022


HUMAN RIGHTS COUNCIL




HUMAN RIGHTS COUNCIL
VISAKHAPATNAM


HUMAN RIGHTS COUNCIL
VISAKHAPATNAM







# పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో జాతీయ సేవా పథకం ముందంజ:









పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంచడంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలోని జాతీయ సేవా పథకం యూనిట్లు ముందంజలో ఉన్నాయని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆదివారం హోటల్ మేఘాలయలో ఏర్పాటు చేసిన ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో ఆమె గౌరవ అతిథిగా ప్రసంగిస్తూ- ప్రతి వాలంటీరు మొక్కలను నాటడమే కాక, వాటి సంరక్షణ బాధ్యతలను కూడా తీసుకోవాలని అన్నారు. పాలిథిన్ కవర్ల నిషేధంపై, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడంపై, పరిసరాల పరిశుభ్రతపై వలంటీర్లు మరింత విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఈ సదస్సులో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కార్యదర్శి ఎం.శ్యాం ప్రసాద్, ప్రముఖ సామజిక కార్యకర్త శ్రీమతి మాధవి గణపతి, జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయదేవి మరియు పురప్రముఖులు, ఎన్.ఎస్.ఎస్. వలంటీర్లు పాల్గొన్నారు. సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ల నుండి 23 మంది వాలంటీర్లు పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లబుచ్చారు. అందరికీ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సర్టిఫికెట్లను అందించి అభినందించింది,



5th to 8th  june 2022:

17th,18th, 19th & 20th days  activities in summer camp at Prakash Nagar Library. Greeting card preparation , Dancing and Reading books, Painting, Games and Litening stories Games and songs practice are the activities of these days.











9th june 2022:

Human Rights council conducted a Seminar on Children's Rights on 9th June 2022 at Prakash Nagar Library Summer camp. Sri Shyam Prasad sir , Secretary Human Rights council graced the occasion as chief guest and addressed the children. Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS, Y. ANASUYA DEVI & NSS Volunteers of this college participated in this event.


SUMMER
CAMP


SUMMER
CAMP


SUMMER
CAMP
We Love Reading


SUMMER
CAMP







# బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

**ప్రజాశక్తి- ములగాడ :** బాలల విద్య, జీవించే, ఆటపాటలు నేర్చుకోవడం తదితర హక్కులను సమాజంలోని వారంతా కాపాడాలని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వ్యవస్థాపక కార్యదర్శి ఎం.శ్యామ్ ప్రసాద్ అన్నారు. గురువారం ప్రకాష్‌నగర్ శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న బాలల విజ్ఞాన వికాస శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను ఏర్పాటుచేసుకుని, వాటి సాధనకు నిరంతరం కృషి చేసేలా బాలలను ప్రోత్సాహించాలన్నారు. శిక్షణా శిబిరంలో నేర్చుకున్న అంశాలను, దేశభక్తి గీతాలాపన, నాట్యాలను పరిశీలించి ముగ్ధులయ్యారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు ఎంఎం. శౌరి, ఎస్. అప్పారావు, సీతామహాలక్ష్మి, ప్రముఖ కవి కె.సత్తిరాజు, బి. సత్యానందం, రచయిత మోదు రాజేశ్వరరావు, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్. భాగ్య లక్ష్మి బాలలకు క్రమశిక్షణ గురించి, దేశ నాయకుల గురించి తెలియజేశారు. లైబ్రేరియన్ బివిఎస్. అప్పారావు అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. పిల్లలకు బిస్కెట్లు, మిఠాయిలను శ్యాంప్రసాద్ అందజేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న భాగ్యలక్ష్మి

















# బాలల హక్కులను అంతా కాపాడాలి...

బాలల హక్కు లైన విద్యా హక్కు, జీవించే హక్కు, ఆటపాటలు నేర్చుకునే హక్కు మొదలైనవాటిని సమాజంలో అంతా కాపాడాలని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వ్యవస్థాపక కార్యదర్శి ఎం శ్యామ్ ప్రసాద్ అన్నారు. స్థానిక మల్కాపురం ప్రకాష్ నగర్ లోని శాఖా గ్రంథాలయంలో గత 10 రోజులుగా నిర్వహిస్తున్న బాలల విజ్ఞాన వికాస శిబిరాన్ని ఆయన గురువారం సందర్శించి మాట్లాడుతూ... ప్రతి చిన్నారి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని, దాని సాధనకు నిరంతరం కృషి చేయాలని అన్నారు. బాలలు శిబిరంలో తాము నేర్చుకున్న విషయాలను ఆయనకు వివరించారు.అనంతరం దేశభక్తి గీతాలను ఆలపించారు. నాట్యం చేశారు. సమావేశంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు ఎం.ఎం శౌరి. ఎన్ అప్పారావు. సీతా మహాలక్ష్మి, ప్రముఖ కవి కె సత్తి రాజు. బి సత్యానందం. రచయిత మోదు రాజేశ్వర రావు. జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్య లక్ష్మి బాలలకు క్రమశిక్షణ గురించి దేశ నాయకుల గురించి తెలియజేశారు. ఈ సమావేశానికి లైబ్రరీ అధికారి బివిఎస్ అప్పారావు అధ్యక్షత వహించారు. వీరితో బాటుగా శిబిరంలో రిసోర్స్ పర్సన్స్ వ్యవహరిస్తున్న జాతీయ సేవా పథక వాలంటీర్లు. పెద్ద ఎత్తున బాలలు పాల్గొన్నారు. అందరికీ శ్యామ్ ప్రసాద్ మిఠాయిలు.బిస్కెట్లు పంచారు.బాగా ప్రతిభ చూపిన వారికి బహుమతులను అందజేశారు,

# బాలల హక్కులను కాపాడాలి

సింధియా: బాలల హక్కులైన విద్యాహక్కు, జీవించే హక్కు, ఆటపాటలు నేర్చుకునే హక్కు మొదలైన వాటిని సమాజంలో ప్రతి ఒక్కరు కాపాడాలని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వ్యవస్థాపక కార్యదర్శి ఎం.శ్యామ్‌ప్రసాద్ అన్నారు. మల్కాపురం ప్రకాష్‌నగర్‌లోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న బాలల విజ్ఞాన వికాస శిబిరాన్ని ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని, దాని సాధనకు నిరంతరం కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించి, నాట్య ప్రదర్శనలు చేశారు. సమావేశంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు ఎంఎం శౌరి, ఎస్.అప్పారావు, సీతామహాలక్ష్మి, ప్రముఖ కవి సత్తిరాజు, సత్యానందం, రచయిత మోదు రాజేశ్వరరావు, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి, బాలల శ్రమశిక్షణ గురించి



బాలల విజ్ఞాన వికాస శిబిరంలో పాల్గొన్న హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వ్యవస్థాపక కార్యదర్శి శ్యామ్‌ప్రసాద్

దేశనాయకు గురించి తెలిపారు. ఈ సమావేశంలో గ్రంథాలయాధికారి అధికారి బీవీఎస్ అప్పారావు అధ్యక్షత వహించారు. వీరితో పాటు శిబిరంలో రీసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరిస్తున్న వలంటీర్లు, పెద్ద ఎత్తున బాలలు పాల్గొన్నారు. అనంతరం ప్రతిభ చూపిన చిన్నారులకు బహుమతులను అందజేశారు.

సాక్షి Fri, 10 June 2022
https://epaper.sakshi.com/c/68538627

ఈనాడు
epaper.eenadu.net

# బాలల వికాసానికి చేయూత

సింధియా, న్యూస్‌టుడే : బాలల వికాసానికి దోహదపడేలా, వారి హక్కుల్ని పరిరక్షించేలా ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వ్యవస్థాపకులు ఎం.శ్యామ్‌ప్రసాద్ అన్నారు. 61వ వార్డు ప్రకాశ్‌నగర్ శాఖా గ్రంథాలయంలో కొనసాగుతున్న బాలల వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఆయన గురువారం సందర్శించి మాట్లాడారు. చిన్నారుల తమ లక్ష్యాలను చేరుకునేలా తల్లిదండ్రులు, గురువులు సహకరించాలన్నారు. కౌన్సిల్ సభ్యులు ఎం.ఎం.శౌరి, అప్పారావు, సీతా



మాట్లాడుతున్న హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ వ్యవస్థాపకులు శ్యామ్‌ప్రసాద్

మహాలక్ష్మి, జిల్లా ఎన్ఎస్ఎస్ పీఓ ఈపీఎస్ భాగ్యలక్ష్మి, కవి సత్తిరాజు, బి.సత్యానందం, ఎం.రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

Date : 10/06/2022 EditionName : ANDHRA PRADESH ( VISAKHAPATNAM ) PageNo : 08

# బాలల హక్కులు కాపాడాలి: శ్యామ్ ప్రసాద్



విశాలాంధ్ర- మల్కాపురం: బాలల హక్కులైన విద్యా హక్కు, జీవించే హక్కు, ఆటపాటలు నేర్చుకునే హక్కులను కాపాడాలని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వ్యవస్థాపక కార్యదర్శి ఎం. శ్యామ్ ప్రసాద్ అన్నారు. స్థానిక ప్రకాష్ నగర్ లోని శాఖా గ్రంథాలయంలో గత 20 రోజులుగా నిర్వహిస్తున్న బాలల విజ్ఞాన వికాస శిబిరాన్ని ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి చిన్నారి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని, దాని సాధనకు నిరంతరం కృషి చేయాలన్నారు. బాలలు శిబిరంలో తాము నేర్చుకున్న విషయాలను ఆయనకు వివరించారు. సమావేశంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు ఎం.ఎం. శౌరి, ఎన్. అప్పారావు, సీతా మహాలక్ష్మి, ప్రముఖ కవి కె.సత్తి రాజు, బి. సత్యానందం, రచయిత మోదు రాజేశ్వర రావు, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.వి.ఎస్. భాగ్య లక్ష్మి బాలలకు క్రమశిక్షణ గురించి, దేశ నాయకుల గురించి తెలియజేశారు. ఈ సమావేశానికి లైబ్రరీ అధికారి బి.వి.ఎస్. అప్పారావు అధ్యక్షత వహించారు.

**14th june 2022:**

Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS, participated in the programme as guest of honour in the programme Felicitation to Boxing champions at Malkapuram visakhapatnam. Mr. Tyson Rama Rao , Navy employee and Boxing Coach organized the programme.






2 1
2 1 3









ఈనాడు
epaper.eenadu.net

## క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలి

చింతలలోవ(మల్కాపురం), న్యూస్‌టుడే: చిన్నారులు క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఎస్.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. ఇటీవల చెన్నైలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో స్థానిక జైభీమ్ బాక్సింగ్ క్లబ్ నుంచి పలువురు క్రీడాకారులు పాల్గొని పతకాలు సాధించారు. ప్రతిభ చూపిన వారిని మంగళవారం 61వ వార్డు చింతలలోవలో అభినందించారు. నిర్వాహకులు రామారావు, స్థానికులు పి.మల్లేశ్వరరావు, యుగంధర్, శామ్యూల్, దేవ, సాహు, రమేష్, సంతోష్ పాల్గొన్నారు.



పతకాలు సాధించిన చిన్నారులతో అతిథులు

Date : 15/06/2022 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM ) PageNo : 08

**14th to 18th june 2022:**

NSS volunteers of St.Ann's college acted as Resource persons in 25th, 26th & 26th days of Summer camp at Prakash Nagar Library. Games , Stories science experiments, wealth from the Waste, painting and storytelling and Yoga are the activities.






SUMMER

## 19th june 2022:

Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS, & NSS Volunteers of thios college attended Free Dental Camp conducted by Human Rights council, Malkapuram branch at summer camp in Malkapuram ( Prakash Nagar ) Library on 19th June , 2022. Sri Shyam Prasad sir acted as the chief guest. N. Appa Rao garu conducted the camp. Dr. J. Vasari garu tested the children and distributed paste , Brush, Mouth wash and Medicines.














E DENTAL CAMP
దంత వైద్య శిబిరం
चिकित्सा कैंप
Petrol Bunk, Opp.HPCL, Main Road
VASAVI DENTAL CARE
MAKE A COMMITMENT TO YOUR ORAL HEALTH


SUMMER CAMP

# దంతాలను సంరక్షించుకోవాలి

**ప్రజాశక్తి-ములగాడ:** సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు దంతాలను సంరక్షించుకోవడం ఎంతో అవసరం అని మానవ హక్కుల కౌన్సిల్ కార్యదర్శి ఎం.శ్యాం ప్రసాద్ సూచించారు. స్థానిక ప్రకాష్ నగర్ లోని మల్కాపురం శాఖా గ్రంథాలయంలో మానవ హక్కుల కౌన్సిల్ మల్కాపురం శాఖ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆహారం శక్తిగా మారడానికి దంతాలు ఎంతో అవసరం అని తెలిపారు. వైద్యులు జె.వాసవి దంతాల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం బాలలకు దంత పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, ప్రముఖ సామాజిక కార్యకర్త మాధవి గణపతి, స్థానిక పెద్దలు సత్తిరాజు, సత్యానందం, గ్రంథాలయ అధికారి బి.వి.ఎస్. అప్పారావు,తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న కార్యదర్శి, వైద్యులు

Mon, 20 June 2022
epaper.prajasakti.com/c/68718781

# దంత సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దు


చిన్నారులకు దంత పరీక్ష చేస్తున్న వైద్యురాలు

**మల్కాపురం:** రోజుకు రెండు సార్లు దంతాలను శుభ్ర పరుచుకోవాలని మానవ హక్కుల కౌన్సిల్ కార్యదర్శి శ్యాం ప్రసాద్ అన్నారు. మల్కాపురం శాఖా గ్రంథాలయం వద్ద ఆదివారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చిన్నారులు స్వీట్సు తినేటప్పుడు కచ్చితంగా దంతాలు పరిశుభ్ర పరుచుకోవాలన్నారు. డాక్టర్ జె.వాసవి మాట్లాడుతూ దంత సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దన్నారు.ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల దంత సమస్యలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

సాక్షి
Mon, 20 June 2022
https://epaper.sakshi.com/c/68718636

ABN
ఆంధ్రజ్యోతి

# దంతాలను సంరక్షించుకోవాలి

మల్కాపురం: సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు దంతాలను సంరక్షించుకోవడం అవసరమని మానవ హక్కుల వేదిక కౌన్సిల్ కార్యదర్శి ఎం.శ్యామ్‌ప్రసాద్ అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న బాలల వేసవి శిక్షణ శిబిరంలో ఆదివారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆహారాన్ని బాగా నమిలి మింగడంలో దంతాలు కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి, సామాజిక కార్యకర్త మాధవి గణపతి, స్థానికులు సత్తిరాజు, సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

Date : 20/06/2022 EditionName : Visakhapatnam PageNo : 7

తదితరులు పాల్గొన్నారు.

# దంతాల సంరక్షణపై శ్రద్ధ వహించాలి



విశాలాంధ్ర - మల్కాపురం: సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు దంతాలను సంరక్షించుకోవడం ఎంతో అవసరం అని మానవ హక్కుల కౌన్సిల్ కార్యదర్శి ఎం. శ్యాం ప్రసాద్ అన్నారు. ఆదివారం ప్రకాష్ నగర్‌లోని మల్కాపురం శాఖా గ్రంధాలయంలో నిర్వహిస్తున్న బాలల వేసవి శిక్షణా శిబిరంలో, మానవ హక్కుల కౌన్సిల్ మల్కాపురం శాఖ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. దంతాల వల్లనే ఆహారాన్ని బాగా నమిలి, తిని, జీర్ణించుకోగలమని అన్నారు. ఆహారం శక్తిగా మారడానికి దంతాలు ఎంతో అవసరం అని, అందుకే వాటిని జాగ్రత్తగా రక్షించుకోవాలన్నారు. డాక్టర్ వాసవి దంతాల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం బాలలకు దంత పరీక్షలను నిర్వహించారు. 50 మంది బాలలు, 10 మంది పెద్దలు దంత పరీక్షలు చేయించుకున్నారు. వీరికి స్థానిక నాయకులు, వైద్య శిబిరం నిర్వాహకులు నక్కాని అప్పారావు, సీతామహాలక్ష్మి దంపతులు పేస్ట్, బ్రష్, మౌత్ వాష్, విటమిన్ టాబ్లెట్లు, జ్యూస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, ప్రముఖ సామాజిక కార్యకర్త మాధవి గణపతి, స్థానిక పెద్దలు కె. సత్తిరాజు, బి. సత్యానందం, గ్రంథాలయ అధికారి బి.వి.ఎస్. అప్పారావు, నర్స్ జ్యోతి, స్థానిక నాయకులు, మానవ హక్కుల కౌన్సిల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్యశిబిరం

సింధియా, న్యూస్‌టుడే : చిన్నారుల ఆరోగ్యానికి దంత రక్షణ ఎంతో అవసరమని మానవ హక్కుల కౌన్సిల్ కార్యదర్శి ఎం.శ్యాంప్రసాద్ అన్నారు. ఆదివారం 61వ వార్డు ప్రకాశ్‌నగర్ గ్రంథాలయంలో కొనసాగుతున్న వేసవి శిబిరంలో భాగంగా ఏర్పాటు చేసిన ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. దంతాలను శుభ్రంగా ఉంచుకోవడంలో బాలలకు మెలకువలు నేర్పించారు. అనంతరం డాక్టర్ జె.వాసవి పర్యవేక్షణలో 60 మంది చిన్నారులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. నిర్వాహకులు నక్కాని అప్పారావు ఆధ్వర్యంలో పేస్టులు, బ్రష్‌లు, మౌత్ జెల్స్, విటమిన్ ట్యాబ్‌లెట్లు పంపిణీ చేశారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారిణి ఈపీఎస్.భాగ్యలక్ష్మి, సామాజిక కార్యకర్త మాధవి, బీవీఎన్.అప్పారావు పాల్గొన్నారు.

**20th june 2022:**

St.Ann's Degree college and NSS Units of st Ann's Degree College got for Green initiatives in and out side the college campus given by MGNCRE, Hyderabad on 20th June 2022 on the occasion of Environment day celebrations.





MGNCRE

महात्मा गांधी राष्ट्रीय ग्रामीण शिक्षा परिषद

Mahatma Gandhi National Council of Rural Education

Department of Higher Education Ministry of Education Government of India

*Certificate of Appreciation*

*Dr.Sr.Prema Kumari, Principal, ST.ANN'S COLLEGE FOR WOMEN, Visakhapatnam, Andhra Pradesh has contributed to the World Environment Day Celebrations June 2022 by facilitating and completing the Green activities on campus. The initiatives taken up under Swachhta Activities were building outdoor classrooms, reinforcing greenery and showcasing the green decisions of the Institution. Mahatma Gandhi National Council of Rural Education congratulates the Institution for its participation and adding impetus to the activities conducted by the faculty members and students.*

Date: 20.06.2022
Certi: MG/SAP/WED/N21

B S C Naveen Kumar
MGNCRE World Environment Day 2022
Monitoring Officer



महात्मा गांधी राष्ट्रीय ग्रामीण शिक्षा परिषद

MGNCRE | Mahatma Gandhi National Council of Rural Education

Department of Higher Education, Ministry of Education, Government of India

## *Certificate of Appreciation*

*E. P. S. **BHAGYA LAKSHMI**, ASSISTANT PROFESSOR, ST. ANN'S COLLEGE FOR WOMEN, VISAKHAPATNAM, ANDHRA PRADESH has contributed to the World Environment Day Celebrations June 2022 as a **faculty coordinator** by conducting and completing the Green activities on campus. The initiatives taken up under Swachhta Activities were building outdoor classrooms, reinforcing greenery and showcasing the green decisions of the Institution. Mahatma Gandhi National Council of Rural Education appreciates the team work during the activities.*

Date: 20.06.2022
Cert: MG/SAP/WED/FC/40

**B S C Naveen Kumar**
MGNCRE World Environment Day 2022
Monitoring Officer



महात्मा गांधी राष्ट्रीय ग्रामीण शिक्षा परिषद

MGNCRE **Mahatma Gandhi National Council of Rural Education**

Department of Higher Education, Ministry of Education, Government of India

## *Certificate of Appreciation*

***Y.ANASUYA DEVI**, ASSISTANT PROFESSOR, ST.ANN'S COLLEGE FOR WOMEN, VISAKHAPATNAM, ANDHRA PRADESH has contributed to the World Environment Day Celebrations June 2022 as a **faculty coordinator** by conducting and completing the Green activities on campus. The initiatives taken up under Swachhta Activities were building outdoor classrooms, reinforcing greenery and showcasing the green decisions of the Institution. Mahatma Gandhi National Council of Rural Education appreciates the team work during the activities.*

Date: 20.06.2022
Certi: MG/SAP/WED/FC/11

**B S C Naveen Kumar**
MGNCRE World Environment Day 2022
Monitoring Officer



महात्मा गांधी राष्ट्रीय ग्रामीण शिक्षा परिषद

MGNCRE | **Mahatma Gandhi National Council of Rural Education**

Department of Higher Education, Ministry of Education, Government of India

## *Certificate of Appreciation*

*V. ANJALI DEVI, LECTURER, ST. ANN'S COLLEGE FOR WOMEN, VISAKHAPATNAM, ANDHRA PRADESH has contributed to the World Environment Day Celebrations June 2022 as a **faculty coordinator** by conducting and completing the Green activities on campus. The initiatives taken up under Swachhta Activities were building outdoor classrooms, reinforcing greenery and showcasing the green decisions of the Institution. Mahatma Gandhi National Council of Rural Education appreciates the team work during the activities.*

Date: 20.06.2022

Certi: MG/SAP/WED/FC/39

**B S C Naveen Kumar**

MGNCRE World Environment Day 2022

Monitoring Officer

## క్లుప్తంగా...

# సెయింట్ ఆన్స్ కళాశాలకు ప్రశంస



ప్రశంసాపత్రాలు అందుకున్న సెయింట్ ఆన్స్ కళాశాల అధ్యాపకులు

మల్కాపురం: పర్యావరణ పరిరక్షణకు మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల చేపడుతున్న కార్యక్రమాలకు గుర్తింపు లభించింది. మహాత్మాగాంధీ నేషనల్ కౌన్సిల్ ఫర్ రూరల్ ఎడ్యుకేషన్ అనే జాతీయ ప్రభుత్వ రంగ సంస్థ 2022 సంవత్సరానికి గానూ ప్రశంసా పత్రం అందజేసింది. పర్యావరణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా పత్రాన్ని కళాశాల యాజమాన్యానికి బుధవారం అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి,వై.అనసూయాదేవి, వి.అంజలీదేవిలను అభినందించారు.

ABN ఆంధ్రజ్యోతి

## సెయింట్ ఆన్స్ కళాశాలకు ప్రశంసాపత్రం

**మల్కాపురం, జూన్ 22:** పర్యావరణ పరిరక్షణకు ఎనలేని కృషి చేస్తున్న మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలకు ప్రశంసాపత్రాలు లభించాయి. ఈ సందర్భంగా బుధవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రేమకుమారి మాట్లాడుతూ తమ కళాశాలలో వచ్చని మొక్కలను పెంచేందుకు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా సమయాన్ని కేటాయిస్తున్నామన్నారు. ఈ క్రమంలో తమ కళాశాలకు మహాత్మాగాంధీ నేషనల్ కౌన్సిల్ ఫర్ రూరల్ ఎడ్యుకేషన్ అనే జాతీయ ప్రభుత్వ రంగ సంస్థ పర్యావరణ ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని ఇచ్చి సత్కరించిందన్నారు.

Date : 23/06/2022 EditionName : Visakhapatnam PageNo : 9

## పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట

**సింధియా, న్యూస్‌టుడే :** పర్యావరణ పరిరక్షణతో పాటు, పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్న పారిశ్రామిక ప్రాంత సెయింట్‌ఆన్స్ కళాశాలకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ విద్యా మండలి నుంచి ప్రశంసాపత్రం అందింది. బుధవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిస్టర్ ప్రేమకుమారి మాట్లాడుతూ.... అధ్యాపకులు, విద్యార్థినుల కృషితోనే గుర్తింపు లభించిందన్నారు. జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి, వై. అనసూయ దేవి, వి. అంజలీదేవి పాల్గొన్నారు.



ప్రశంసాపత్రాలతో సెయింట్ ఆన్స్ కళాశాల అధ్యాపకులు

**21st to 25th june 2022:**

NSS volunteers of St.Ann’s college acted as Resource persons in 31st, 32nd ,33rd & 34th days of Summer camp at Prakash Nagar Library. Yoga day celebration, Sessions on Discipline and storytelling etc.. are the highlights of these days.



## 20th june 2022:

Yoga Practice at st. Ann's College for women conducted by NSS Units of st Ann's College on 20th June 2022. Bhagya Lakshmi Eps , Anasuya Devi , Sandhya, Nadiya and Anjali Devi taken initiative. Sandhya acted as the Yoga Instructor. NSS volunteers participated in the practice. Sister Prema Kumari, principal of st Ann's Degree college appreciated the organizers and participants.













## యోగాతో ఏకాగ్రత మెరుగు



సింధియా, న్యూస్‌టుడే: యోగా సాధనతో విద్యార్థుల ఏకాగ్రత మెరుగవుతుందని జిల్లా ఎన్‌ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో నిర్వహించిన యోగా దినోత్సవంలో ఆమె మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో యోగాకు ప్రత్యేక సమయం కేటాయించాలని సూచించారు. అనంతరం విద్యార్థినులు యోగాసనాలు వేశారు. ఎన్‌ఎస్ఎస్ పీవో వై.అనసూయదేవి, వాలంటీర్లు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



విశాలాంధ్ర - మల్కాపురం: ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి , ఒత్తిడి నివారణకు యోగా ఎంతో అవసరం అని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక మల్కాపురంలోని సెయింట్ ఆన్స్ కళాశాల ప్రాంగణంలో జరిగిన యోగా శిక్షణా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ - వ్యక్తిత్వవికాసానికి, వ్యాధి నిరోధక శక్తికి యోగా అవసరమని అన్నారు. అనంతరం జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు వై. అనసూయాదేవి, ఎ. సంధ్యా రాణి నేతృత్వంలో యోగా శిక్షణ తరగతులు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జాతీయ సేవా పథకం వలంటీర్లు, అధ్యాపకులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు. వీరందరిని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానీస్ అభినందించారు.

ABN
ఆంధ్రజ్యోతి

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**మల్కాపురం, జూన్ 20:** ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి, ఒత్తిళ్ల నివారణకు యోగా ఎంతో అవసరమని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురంలోని సెయింట్ ఆన్స్ కళాశాలలో సోమవారం యోగా శిక్షణ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసానికి, వ్యాధి నిరోధక శక్తి పెంపునకు యోగా ఎంతో ఉపకరిస్తోందన్నారు. అనంతరం జాతీయ సేవ పథకం అధికారులు అనసూయదేవి, ఎ.సంధ్యారాణి ఆధర్యంలో యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, జాతీయ సేవా పథకం వలంటీర్లు, ప్రిన్సిపాళ్లు డాక్టర్ ప్రేమకుమారి, జానీస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

Date : 21/06/2022 EditionName : Visakhapatnam PageNo : 7

---

# సంపూర్ణ ఆరోగ్యానికి యోగా

**ప్రజాశక్తి -ములగాడ :** సంపూర్ణ ఆరోగ్యానికి, ఒత్తిడి నుంచి ఉపశమనానికి యోగా దోహదపడుతుందని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు వై. అనసూయాదేవి, ఎ. సంధ్యారాణి నేతత్వంలో నిర్వహించిన యోగా శిక్షణలో పాల్గొన్నారు. సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ జానీస్ వీరిని అభినందించారు.

**21st to 25th june 2022:**

NSS volunteers of St.Ann's college acted as Resource persons in 31st, 32nd ,33rd & 34th days of Summer camp at Prakash Nagar Library. Yoga day celebration, Sessions on Discipline and storytelling etc.. are the highlights of these days.



**25th june 2022:**

Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS, participated in International day against drug abuse and illicit Trafficking observation at YVS Murthy Auditorium, Andhra University on 25th June 2022. Prof PVGD Prasad Reddy garu, Vice-chancellor of AU presided over the meeting.




NATIONAL SERVICE SCHEME
" NOT ME BUT YOU "
NSS UNIT -II
ADITYA
BUSINESS SCHOOL
STOP
SHARING DRUG
DRUGS
TIMINGS : 10 AM To 12:30
2:30 PM To 4:3





**25th june 2022:**

Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS acted as Resource person in 35th day of Summer camp at Prakash Nagar Library. Day against drug abuse and illicit Trafficking was observed in the camp.






# యువత-చిన్నారులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి:

మత్తు పదార్థాలకు, మాదకద్రవ్యాలకు యువత మరియు చిన్నారులు దూరంగా ఉండాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్  భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక ప్రకాష్ నగర్ లోగల శాఖా గ్రంథాలయంలో ఆదివారం నిర్వహిస్తున్న చిన్నారుల వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా   ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ...ఒత్తిడి. అనుకరణ. ఆకర్షణ వల్ల, యవ్వనంగా కనిపించాలనే కోరిక వల్ల, వైఫల్యాల నుండి పారిపోవాలనే కాంక్ష వల్ల ప్రజలు మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని అన్నారు.ఈ డ్రగ్స్ వాడకం వల్ల ఆరోగ్యం పాడవుతుందని, చిన్నవయసులోనే మృత్యువాత పడుతున్నారని. హింస. అత్యాచారాలు పెరుగుతున్నాయని. అప్పుల బారిన పడి పేదరికంలో కూరుకు పోతున్నారని. తల్లిదండ్రుల ఆశలు నీరుగారి పోతున్నాయని అన్నారు. అందుకే యువత మత్తుకు దూరంగా ఉండి జీవితంలో ఒక మంచి లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న ప్రముఖ కవి కే సత్తిరాజు మాట్లాడుతూ...చిన్నారులకు జీవన నైపుణ్యాలు పై అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సమావేశంలో షగుఫ్తా ఆజ్మీ. జాతీయ సేవా పథక వాలంటీర్లు. చిన్నారులు పాల్గొన్నారు,



# 'మాదక ద్రవ్యాల వినియోగం వద్దు'

సింధియా, న్యూస్‌టుడే : యువత మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని, వాటి వల్ల తలెత్తే అనారోగ్య సమస్యలపై ప్రాథమిక స్థాయి నుంచే అవగాహన పెంచుకోవాలని జిల్లా జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారిణి ఈపీఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. ఆదివారం 61వ వార్డు ప్రకాశ్‌నగర్ గ్రంథాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవంలో ఆమె మాట్లాడారు. పొగాకు ఉత్పత్తుల తయారీ, వినియోగం తదితరాలపై రూపొందించిన చట్టాలను ప్రభుత్వాలు రాజీపడకుండా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సత్తిరాజు, సామాజిక కార్యకర్త షాగుప్తా అజ్మీ తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న జిల్లా ఎన్ఎస్ఎస్ పీవో భాగ్యలక్ష్మి

# విజ్ఞాన వికాసం.. బాలల ఆనందం | ముగిసిన వేసవి శిబిరాలు

న్యూస్‌టుడే, సింధియా

బాలల్లో విజ్ఞాన వికాసాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక శిబిరాలు ఎంతో దోహదపడుతున్నాయని నిపుణులు సూచిస్తున్నారు. గత నెల రోజులుగా కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరాలు ముగింపు దశకు చేరుకుంటున్నాయి. పారిశ్రామిక ప్రాంతంలో గ్రంథాలయాలతో పాటు, బాక్సింగ్ క్లబ్‌లు, ప్రథమ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వాహకులు వివిధ అంశాలపై బాలలకు మెలకువలు నేర్పించారు.



బాలలు తయారు చేసిన బొమ్మలు



ధ్యానంలో శిక్షణ పొందుతూ...

ప్రతిభ చూపిన వారికి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించి, ప్రోత్సహించారు.

★ జీవీఎంసీ 61వ వార్డు ప్రకాశ్‌నగర్ శాఖా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన శిబిరంలో 5 నుంచి 15 ఏళ్ల లోపు వయసున్న బాలబాలికలకు ప్రవేశం కల్పించారు. రోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సుమారు 50 మంది బాలల శిక్షణ ఇచ్చారు. ఆటలు, పాటలు, దేశభక్తి గీతాలు, నాట్యం, చిత్రలేఖనం, కథలు చెప్పడం, వ్యాసాలు రాయించడం, యోగాసనాలు, చిన్న చిన్న వస్తువులతో బొమ్మల తయారీపై అవగాహన కల్పించారు.

★ వివిధ రంగాల్లో నైపుణ్యం ఉన్న రచయితలు, సామాజిక సేవా కార్యకర్తలు, కవులు, వృత్తి నిపుణులతో జాతీయ నాయకుల జీవిత చరిత్రపై ప్రత్యేక తరగతులు నిర్వహించారు. శాఖా గ్రంథాలయ అధికారి బి.వి.అప్పారావు, జాతీయ సేవా పథకం పీవో ఈపీఎస్ భాగ్యలక్ష్మి, యువజన విభాగం ప్రతినిధి పాగుప్పా అక్కి, రచయిత సత్తిరాజు, కార్మిక నాయకుడు బి.సత్యానందం, న్యాయవాది జేకేవీ రాజు సహకారాన్ని అందజేశారు.

★ గుళ్లపాలెం క్రీడా మైదానంలో శిక్షకులు ముక్తి ఆధ్వర్యంలో బాలలకు బాక్సింగ్‌పై శిక్షణ ఇచ్చారు. ప్రథమ్ సామాజిక సంస్థ

★ఆధ్వర్యంలో అంగన్‌వాడీల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. అయిదేళ్లలోపు చిన్నారులకు మాత్రమే ప్రవేశం కల్పించి... వారితో అక్షరాలు రాయడం, చదివించడం వంటి అంశాలపై తర్ఫీదు ఇచ్చారు. సంస్థ ప్రతినిధులు కిరణ్మయి, శైలజ తదితరులు పర్యవేక్షించారు.

ABN ఆంధ్రజ్యోతి

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

**మల్కాపురం, జూన్ 26:** మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు యువత దూరంగా వుండాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక ప్రకాశనగర్‌లోని మల్కాపురం శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. డ్రగ్స్ వాడడం వల్ల ఆరోగ్యం పాడైపోయి చాలామంది చిన్న వయస్సులోనే మృతి చెందుతున్నారన్నారు. కార్యక్రమంలో కవి సత్తిరాజు, తదితరులు పాల్గొన్నారు.

Date : 27/06/2022 EditionName : Visakhapatnam PageNo : 7

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి ములగాడ

మత్తు పదార్థాలకు, మాదకద్రవ్యాలకు యువత, చిన్నారులు దూరంగా ఉండాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి కోరారు. స్థానిక ప్రకాష్‌నగర్‌లోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న చిన్నారుల వేసవి శిక్షణా శిబిరానికి ఆదివారం ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఒత్తిడి, అనుకరణ, ఆకర్షణ, వైఫల్యాల నుంచి పారిపోవాలనే కాంక్ష వల్ల ప్రజలు మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని పేర్కొన్నారు. ఈ డ్రగ్స్ వాడకం వల్ల ఆరోగ్యం పాడవుతుందని, చిన్నవయసులోనే మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. హింస, అత్యాచారాలు పెరుగుతున్నాయని, అప్పుల బారిన పడి పేదరికంలో కూరుకు పోతున్నారని, తల్లిదండ్రుల ఆశలు నీరుగారి పోతున్నాయని చెప్పారు. యువత మత్తుకు దూరంగా ఉండి జీవితంలో ఒక మంచి లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలన్నారు. ప్రముఖ కవి సత్తిరాజు మాట్లాడుతూ, చిన్నారులకు జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో షగుఫ్తా ఆఫ్రీ, జాతీయ సేవా పథక వాలంటీర్లు, చిన్నారులు పాల్గొన్నారు.

Mon, 27 June 2022
epaper.prajasakti.com/c/68843060

సాక్షి
విశాఖపట్నం
సోమవారం ♦ 27 ♦ జూన్ ♦ 2022

క్లుప్తంగా...

## మత్తుకు బానిసైతే భవిష్యత్తు అంధకారం

### ఎన్ఎస్ఎస్ అధికారి భాగ్యలక్ష్మి



కార్యక్రమంలో మాట్లాడుతున్న భాగ్యలక్ష్మి

మల్కాపురం: యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మత్తుకు బానిసై విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. మాదకద్రవ్యాల వల్ల అనర్థాలపై మల్కాపురం శాఖ గ్రంథాలయం వద్ద ఆదివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. చెడు వ్యసనాలు కలిగిన వారితో స్నేహం అంధకారంలో ప్రయాణంలా... మంచి మిత్రునితో స్నేహం వెలుగు బాట మాదిరిగా ఉంటుందన్నారు. మత్తుకు బానిసైన వ్యక్తి విచక్షణ కోల్పోతాడన్నారు. విలువైన యవ్వన జీవితాన్ని ఉన్నత చదువు కోసం ఉపయోగించాలని సూచించారు. ప్రముఖ కవి రచయిత సత్తిరాజు, గ్రంథాలయాధికారి అప్పారావు పాల్గొన్నారు.

**నీతి కథల బోధన**

కార్యక్రమానికి ముందు గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా చిన్నారులకు నీతి కథలు చెప్పారు. మంచి వారితో స్నేహం, పెద్దలను గౌరవించడం వంటి వాటిపై ప్రత్యేక కార్యక్రమం జరిగింది. చిన్నారులకు నీతి కథలపై ఉమ్మడి వర్కు నిర్వహించారు.

సాక్షి Mon, 27 June 2022
https://epaper.sakshi.com/c/68842775

**26th to 28th june 2022:**

NSS volunteers of St.Ann’s college acted as Resource persons in 35th 36th & 37th days of Summer camp at Prakash Nagar Library.



## 30th june 2022:

Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS, Y. ANASUYA DEVI,PO & NSS volunteers actively participated in the Valedictory Function of Summer camp at Prakash Nagar Library, Malkapuram, visakhapatnam on 30th June 2022. Sister Gisela , correspondent of st Ann's College graced the occasion as chief guest.




చదవడం మాకిష్టం
SUMMER
CAMP
వేసవి విజ్ఞాన శిబిరము




SUMMER
CAMP
వేసవి విజ్ఞాన శిబిరము


SUMMER
CAMP





# ఉత్సాహంగా - ఉత్తేజంగా ముగిసిన బాలల వేసవి శిక్షణా శిబిరం









జీవీఎంసీ ౬౧ వ వార్డు మల్కాపురం శాఖా గ్రంథాలయంలో గత నలభై రోజులుగా నిర్వహిస్తున్న బాలల వేసవి శిక్షణ శిబిరం ఉత్సాహంగా. ఉత్తేజంగా గురువారం ముగిసింది. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా పాల్గొని మాట్లాడుతూ... ప్రపంచంలో పుట్టినందుకు ప్రతి వ్యక్తి తన పేరుకు చరిత్రలో ఒక పేజీ దక్కేలా మంచి పనులు చేయాలని అన్నారు. మంచి పనులను, సేవా కార్యక్రమాలను అంతా విద్యార్థి దశ నుండే చేపట్టాలని కోరారు. ఓర్పుతో. నేర్పుతో ప్రతిభావంతంగా శిబిరాన్ని నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. సమావేశానికి ప్రముఖ న్యాయవాది జి కె విశ్వనాథరాజు అధ్యక్షత వహించగా, సమావేశంలో ప్రముఖ రచయిత కె సత్తిరాజు. ప్రముఖ కార్మిక నాయకులు బి సత్యానందరావు. శాఖ గ్రంథాలయాధికారి బివిఎస్ అప్పారావు. జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్ భాగ్యలక్ష్మి, సెయింట్ ఆన్స్ కళాశాల గ్రంథాలయాధికారి జి శిరీష, జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై అనసూయదేవి. సామాజిక కార్యకర్త ముస్తారి బేగం తదితరులు ప్రసంగించారు. వివిధ పోటీలలో ప్రతిభ చూపిన. మరియు పాల్గొన్న చిన్నారులకు బహుమతులను అందజేశారు. రిసోర్స్ పర్సన్స్ షగుఫ్తా అజ్మీ, బాలకిషోర్. కిరణ్. తనీషా. ఆశ. రోషన్ బేగం. సిరి. కామేశ్వరి. ఉమాలను ప్రత్యేకంగా అభినందించి ప్రశంస పత్రాలను అందించారు. అనంతరం చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి ఆహూతులను అలరించారు. గ్రంథాలయానికి మునిసిపల్ వాటర్ కనెక్షన్ ఇచ్చిన ౬౧ వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధకు అంతా ధన్యవాదాలు తెలిపారు,





# ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరాలు



చిన్నారులకు ప్రశంసాపత్రాలు అందించిన నిర్వాహకులు



గోపాలపట్నంలో విద్యార్థులకు బహుమతులు అందజేసిన దృశ్యం

**సింధియా, న్యూస్‌టుడే :** జీవీఎంసీ 61వ వార్డు ప్రకాశ్‌నగర్ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిబిరం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా పాల్గొని.. వివిధ అంశాల్లో ప్రతిభ చూపిన చిన్నారులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందించారు. జిల్లా జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారిణి ఈపీ ఎస్ భాగ్యలక్ష్మి, రచయితలు జీకేవీ.రాజు, సత్తి రాజు, బి.సత్యానందం, గ్రంథాలయ అధికారి అప్పారావు, ఎన్ఎస్ఎస్ పీవో వై.అనసూయదేవి తదితరులు పాల్గొన్నారు.

**గోపాలపట్నం, న్యూస్‌టుడే :** గోపాలపట్నం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఎన్.వి.నరసింహం ఆధ్వర్యంలో కొనసాగిన శిబిరం గురువారం ముగిసింది. ప్రతిభ చూపిన చిన్నారులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. కమిటీ సభ్యులు ఎన్.సోములు, వై.అప్పారావు, సంతోష్‌కుమార్, పి.నవీన్‌కుమార్, కె.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఉత్తేజంగా ముగిసిన

# బాలల వేసవి శిక్షణా శిబిరం



ములగాడ (విజయభాను న్యూస్ ): మల్కాపురం శాఖా గ్రంథాలయంలో గత నెలపై రోజులుగా నిర్వహిస్తున్న బాలల వేసవి శిక్షణ శిబిరం ఉత్సాహంగా, ఉత్తేజంగా గురువారం ముగిసింది. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా హాజరై, మాట్లాడుతూ ప్రపంచంలో పుట్టినందుకు ప్రతి వ్యక్తి తన పేరుకు చరిత్రలో ఒక పేజీ దక్కేలా మంచి పనులు చేయాలని అన్నారు. మంచి పనులను, సేవా కార్యక్రమాలను అంతా విద్యార్థి దశ నుండే చేపట్టాలని కోరారు. ఓర్పుతో, నేర్పుతో ప్రతిభావంతంగా శిబిరాన్ని నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. సమావేశానికి ప్రముఖ న్యాయవాది జి. కె. విశ్వనాథరాజు అధ్యక్షత వహించగా, సమావేశంలో ప్రముఖ రచయిత కె. సత్తిరాజు, ప్రముఖ కార్మిక నాయకులు బి. సత్యానందరావు, శాఖ గ్రంథాలయాధికారి బి.ఎ.ఎస్. అప్పారావు, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, సెయింట్ అన్స్ కళాశాల గ్రంథాలయాధికారి జి. శిరీష, జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయదేవి, సామాజిక కార్యకర్త ముస్తారి బేగం తదితరులు ప్రసంగించారు. వివిధ పోటీలలో ప్రతిభ చూపిన, మరియు పాల్గొన్న చిన్నారులకు బహుమతులను అందజేశారు.

రిసోర్స్ పర్సన్స్ పగుప్తా అజ్మి, బాలకిషోర్, కిరణ్ ,తనిషా , ఆశ, రోషన్ బేగం, సిరి, కామేశ్వరి, ఉమాలను ప్రత్యేకంగా అభినందించి, ప్రశంస పత్రాలను అందించారు. అనంతరం చిన్నారులు సాంస్కృతిక కార్య క్రమాలను ప్రదర్శించి అహూతులను అలరించారు. గ్రంథా లయానికి మునిసిపల్ వాటర్ కనెక్షన్ ఇచ్చిన 61 వ వార్డ్ కార్పొరేటర్ కొణతాల సుధకు అంతా ధన్యవాదాలు తెలిపారు.

ABN ఆంధ్రజ్యోతి

# ముగిసిన వేసవి శిక్షణ శిబిరాలు

**మల్కాపురంలో..**

**మల్కాపురం:** మల్కాపురం శాఖా గ్రంథాలయంలో 40 రోజుల పాటు నిర్వహించిన బాలల వేసవి శిక్షణ శిబిరం గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా మాట్లాడుతూ అందరూ భవిష్యత్తులో పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొణతాల సుధ, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీహరిపురం వాకర్స్ మైదానంలో ఎంకేఎం బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో కోచ్ ఎం.భాస్కర్ (బాక్సర్ బుజ్జి) వేసవి సందర్భంగా చిన్నారులకు నిర్వహించిన బాక్సింగ్ శిక్షణ శిబిరం ముగిసింది. బాక్సింగ్‌లో శిక్షణ పొందిన వారికి కార్పొరేటర్ పీవీ సురేశ్ పౌష్టికాహారాన్ని అందజేశారు. నేవీ అనిల్, వై. అశోక్, వాకర్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

**గాజువాకలో..**

**గాజువాక:** గాజువాక శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరం గురువారంతో ముగిసింది. నెల రోజుల పాటు విద్యార్థులకు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి చంద్రకళ, దివాకర్, చంద్రమౌళి పాల్గొన్నారు.

Date : 01/07/2022 EditionName : Visakhapatnam PageNo : 9

# చదువుతోపాటు ఆటపాటలూ అవసరం

మల్కాపురం: జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురం శాఖ గ్రంథాలయంలో నెల రోజుల నుంచి జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరాలు గురువారంతో ముగిశాయి. ముగింపు వేడుకలు గ్రంథాలయం వద్ద ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అతిథిగా సెయింట్ ఆన్స్ మహిళ కళాశాల కరస్పాండెంట్ గెసిల్లా పాల్గొని మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన పేరు చరిత్రలో నిలిచే విధంగా మంచి పనులు చెయ్యాలన్నారు. న్యాయవాది విశ్వనాథ్‌రాజు మాట్లాడుతూ చదువు వెలుగును ఇస్తుందని, ఆట పాటలతో పాటు చదువుకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు జ్ఞాపికలతో పాటు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత కరుకు సత్తిరాజు, కార్మిక నాయకుడు బి.సత్యానందరావు, గ్రంథాలయాధికారి అప్పారావు, జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి భాగ్యలక్ష్మి, వై.అనసూయాదేవి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Fri, 01 July 2022
https://epaper.sakshi.com/c/68918319